


# కరపత్రం

SINCE 2014

బుధవారం జనవరి 28, 2026 | సంపుటి : 2 | సంచిక : 112 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

- భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం
- ఒప్పందం కుదిరిందన్న ప్రధాని మోడీ
- వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు

**న్యూఢిల్లీ,జనవరి27 :**
భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్-ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్-2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు. ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం. ఈ డీల్ ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడమేగాకుండా.. ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుందని మోదీ వెల్లడించారు. ఈ ప్రకటన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఇక ఈ ఎనర్జీ వీక్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు గోవాకు వచ్చారు. మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్‌కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటాం అని వెల్లడించారు. భారత్- యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారతదేశం, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం వైన్, విస్కీ ప్రియులు, లగ్జరీ కార్ల అభిమానులకు ఆనందాన్ని ఇస్తోంది. ఈ ట్రేడ్ డీల్ ద్వారా భారతీయ వస్తువులకు యూరోపియన్ మార్కెట్ల తలుపులు తెరుచుకుంటాయి.

మిగతాద్ది 2 లో



## మోగిన తెలంగాణ
# మున్సిపల్ నగారా

- ఫిబ్రవరి 11న పోలింగ్...12 అవసరమైతే రీపోలింగ్
- ఫిబ్రవరి 13న కౌంటింగ్ ..అదేరోజు ఫలితం వెల్లడి
- 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక
- నేటినుంచే నామినేషన్ల స్వీకరణ..30 వరకు గడువు
- 31న నామినేషన్ల పరిశీలన...ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ
- వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని



**హైదరాబాద్,జనవరి27 :**
తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు.

మిగతాద్ది 2 లో



## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

» రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు
» కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్
» సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
» పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన
» మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జనవరి27 :**

2 లో



## వాహనాల ట్రాఫిక్ అతిపెద్ద సమస్య

- విధించిన రూట్లలోనే వెళ్లేలా చర్యలు
- రోడ్డు పక్కన వాహనాల నిలుపడం నిషేదం
- వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్

**వరంగల్,జనవరి27 :**



## మహాజాతరకు ఆర్టీసీ విస్తృతంగా ఏర్పాట్లు

**భక్తుల కోసం 4వేల ప్రత్యేక బస్సుల కేటాయింపు**

**ములుగు,జనవరి27 :**
మేడారం మహాజాతరకు ఆర్టీసీ విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచి 20 లక్షల మంది భక్తులను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. 4వేల ఆర్టీసీ బస్సులను సిద్ధం చేసింది. 10,441 మంది సిబ్బందిని నియమించి సేవలను విస్తృత పరిచేందుకు ఏర్పాట్లు చేసింది. వరంగల్ రీజియన్‌లో 51 పాయింట్లను ఏర్పాటు చేసింది. హన్మకొండలో హయగ్రీవచారి మైదానం,
వరంగల్‌లో పండ్ల మార్కెట్‌లో మేడారం బస్సు పాయింట్స్‌ను ఏర్పాటు చేసింది. అలాగే జాతరకు వెళ్లలేని భక్తుల కోసం ఆర్టీసీ వినూత్న తరహాలో కొత్త స్కీం ప్రవేశ పెట్టింది. 30మంది భక్తులు ఉంటే ఇంటికే ఆర్టీసీ బస్సును పంపిస్తుంది. ఇప్పటికే మేడారం ప్రసాదాన్ని(బెల్లం) భక్తులకు ఇంటికి చేర్చేందుకు ప్రత్యేకంగా కార్గో సర్వీసు ప్రారంభించింది.

మిగతాది 2లో

## తాను చెబుతున్న మొదటి దయ్యం అతనే

» అతనే గుంపు మేస్త్రీ రేవంత్‌కు గూఢచారి » కెసిఆర్ ఎన్ని ఇడ్లీ తిన్నాడన్నది చేరవేసే ఏజెంట్ » మాజీ ఎంపి సంతోష్ రావుపై మండిపడ్డ కవిత

**హైదరాబాద్,జనవరి27 :**
తాను చెప్పిన మొదటి దయ్యం సంతోష్ రావేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఉద్యమకారులకు ఉద్యమ నాయకుడిని దూరం చేసింది అతనేనని కవిత ఘాటుగా విమర్శించారు. గద్దర్ లాంటి నాయకులు గేటు బయట ఉండాల్సి వచ్చిందంటే దానికి కారణం ఆయనేనని ఆరోపించారు.



మిగతాది 2లో

## దోచుకుంటున్న
# కార్పోరేట్ స్కూళ్లు

» తాను విద్యామంత్రి అయితే వాటిని మూయించేస్తా
» నల్లగొండలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ స్కూలు నిర్మాణం
» 8కోట్లతో అత్యాధునికంగా నిర్మించామన్న కోమటిరెడ్డి



**నల్లగొండ,జనవరి27 :**
కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే అలాంటి స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్లగొండ టౌన్‌లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తానని అన్నారు.

02



## రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపు కుదరదు

- మంత్రులతో మాట్లాడే వరకు నిర్ణయం తీసుకోవద్దు
- అధికారులను హెచ్చరించిన కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

**సంగారెడ్డి,జనవరి27 :**
సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మరో చోటికి తరలిస్తే ఊరుకోనని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా, పట్టణ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను మరో చోటికి తరలిస్తే ఊరుకునేది లేదని అన్నారు.



2లో..

## రైతులకు అరకొర సాయం

- సకాలంలో చెల్లించని బోనస్
- ఆరు గ్యారెంటీలు... అసలు గ్యారెంటీలు పోయాయి
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వేముల

**నిజామాబాద్,జనవరి27 :**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు గుప్పించి, ప్రజలను మోసం చేసిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు ప్రధానంగా పెట్టుబడి సాయం రూ.15వేలు, రైతుబీమా, రూ.2లక్షల్లోపు రుణమాఫీ, సకాలంలో ఎరువులు, విత్తనాలు, సాగుకు ఉచిత విద్యుత్, సాగు నీరు, పంట ఉత్పత్తుల కొనుగోళ్లు వంటివి అనేక హామీలను ఎగవేశారని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులను ప్రోత్సహించేందుకు పంట ఉత్పత్తులకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తామంటూ పీసీసీ చీఫ్ హోదాలో రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలికి మాటతప్పారని అన్నారు.

## వరంగల్ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం

» టూ వీలర్‌ను వేగంగా ఢీకొన్న టిప్పర్
» ప్రమాదంలో నిండు గర్భిణిగా ఉన్న డాక్టర్ మృతి

**వరంగల్,జనవరి27**
వరంగల్ నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో నిండు గర్భిణిగా ఉన్న వైద్యురాలు మృతిచెందారు. మ్టటెవాడ ఎస్సై శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని గుల్బర్గా



2లో

## సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలి.. గవర్నర్‌కు బీఆర్ ఎస్ ఫిర్యాదు

**హైదరాబాద్ :**



2లో

# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి
తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఆనాటి పాలకుల స్వార్ధపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని నిర్మాణంతో పాటు ఐదు సంవత్సరాల నిర్వహణాబాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్ధులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జూన్ 2వ తేదీ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పటాన్ చెరువు–శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి బుధవారం నాడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని అన్నారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# మహాజాతరకు ఆర్టీసీ విస్తృతంగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి
అలాగే బస్సు సౌకర్యాలు, చార్జీలు, రూట్ మ్యాప్ తదితర వివరాల కోసం ప్రత్యేకంగా మేడారం విత్ ఆర్టీసీ పేరుతో ఓ యాప్‌ను రూపొందించింది. గత జాతరలో 3491 బస్సుల ద్వారా 16.82 లక్షల మంది ప్రయాణికులను చేరవేయగా, ప్రస్తుతం 20లక్షల మంది భక్తులను తరలించనున్నారు. వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలతో పాటు హైదరాబాద్ రీజియన్ నుంచి బస్సులను కేటాయించారు. మేడారంలో 50 ఎకరాల్లో తాత్కాలిక బస్టాండ్‌ను ఏర్పాటు చేసి 9 కిలోమీటర్ల పొడవుతో 50క్యూలను ఏర్పాటు చేశారు. ఇందులో ఒకేసారి 20వేల మంది భక్తులకు వసతి కల్పించనున్నారు. ప్రయాణికుల నిరీక్షణ, సిబ్బంది విశ్రాంతి గదులు, నిర్వహణ కార్యకలాపాల కోసం 1.10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేశారు. వెయ్యి బస్సుల పార్కింగ్ కోసం మేడారంతో పాటు కామారంలో సౌకర్యాలు కల్పించారు. 7వేల మంది డ్రైవర్లు, 1811 మంది కండక్టర్లు, 759 మంది భద్రతా సిబ్బం ది, 153 మంది అధికారులతో కలిసి మొత్తం 10,441 మంది ఉద్యోగులకు విధులు కేటాయించారు. ట్రాఫిక్ జామ్ లాంటి సమస్యలు ఏర్పడకుండా పెట్రోలింగ్ పార్టీని సైతం నియమించారు.

## దోచుకుంటున్న కార్పోరేట్ స్కూళ్లు

మొదటిపేజీ తరువాయి
నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్‌లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతానన్నారు. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు. సరైన విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బొట్టుగూడలో అత్యాధునిక వసతులతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. రూ.8కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినా తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదని మంత్రి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో దాదాపు రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని.. కులమతాలకు అతీతంగా విద్యార్థులు చదువుకోవాలన్నది తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను సర్కారు పాఠశాలల్లో చదివించి మార్పు తీసుకురావాలని ఈ సందర్భంగా కోమటిరెడ్డి సూచించారు. తాను విద్యాశాఖ మంత్రిని అయితే కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు బంద్ చేయడం ఖాయమన్నారు. విద్య వ్యాపారం కాదన్న ఆయన... కార్పొరేట్ విద్యా సంస్థలు పేదలను దోచుకుంటున్నాయని ఆరోపించారు. అత్యాధునిక డిజిటల్ క్లాస్ రూమ్ లు, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్టేడియం లతో 8 కోట్ల నిర్మాణ వ్యయంతో 3 అంతస్తుల్లో ఈ స్కూల్ ను నిర్మించారు. ప్రతీక్ ఫౌండేషన్ నిర్మించిన ప్రభుత్వ స్కూల్ ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఆరోగ్యం సహకరిస్తే వచ్చే ఎన్నికల్లో నల్లగొండ నుండే పోటీచేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున నాణ్యమైన విద్య అందించాలని నిర్ణయం తీసుకుందన్నారు. అభివృద్ధి కోసం తాను ఏది అడిగినా సీఎం కాదనరని చెప్పారు. నల్లగొండ మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకే కార్పొరేషన్ గా మార్చామని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి నల్లగొండ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తానని చెప్పారు. నల్లగొండ పట్టణంలో మరో ఆరు నెలల్లో 24 గంటలు తాగు నీరు అందిస్తానని చెప్పారు. కొడంగల్ కు ఎన్ని నిధులు ఇస్తే తన నియోజకవర్గానికి అన్ని నిధులు ఇవ్వాలని సీఎం ను కోరినట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

## రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపు కుదరదు

మొదటిపేజీ తరువాయి
ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరుతో పటాన్‌చెరులోని కర్ధనూర్‌కు తరలించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారని.. దీన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో తాను మాట్లాడేవరకు తరలింపు ఆలోచన చేయొద్దన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ఇది తన సూచన.. హెచ్చరిక అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. సంగారెడ్డిలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల తరలింపు విషయంపై జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఆ శాఖ అధికారులపై ఆయన మండిపడ్డారు. అక్కడి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని 'ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం' పేరుతో పతాన్‌చెరు నియోజకవర్గం కర్ధనూర్‌కు తరలించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్రంగా వ్యతిరేకించారు. అవసరమైతే అక్కడ ఉన్న పతాన్‌చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పతాన్‌చెరుకు తీసుకెళ్లవచ్చని సూచించారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడే వరకు ఎలాంటి తరలింపు ఆలోచన చేయవద్దన్నారు. ఇది కేవలం సూచన కాదు.. హెచ్చరికగా పరిగణించాలి' అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## వరంగల్ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి
జిల్లా చించోలి మండలం బత్తంపల్లికి చెందిన ఎస్.మమతారాణి వైద్యురాలిగా పనిచేస్తున్నారు. నగరంలోని హంటర్‌రోడ్డులోని ఫాదర్ కొలంబో ఆస్పత్రిలో జనరల్ మెడిసిన్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. గతేడాది నారాయణపేట జిల్లాకు చెందిన డాక్టర్ రాఘవేంద్రతో ఆమెకు వివాహం జరిగింది. సోమవారం రాత్రి విధులు ముగించుకొని భర్తతో కలిసి హంటర్ రోడ్డు మీదుగా బైక్‌పై ఇంటికి బయల్దేరారు. మార్గమధ్యలో ఏడు మోరీల కూడలి వద్దకు రాగానే వెనక నుంచి వచ్చిన టిప్పర్ వారి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో భార్యాభర్తలు కింద పడిపోయారు. 9 నెలల గర్భిణిగా ఉన్న మమతా రాణి తీవ్రంగా గాయపడటంతో స్థానికుల సహాయంతో భర్త నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతిచెందారు. టిప్పర్ డ్రైవర్ అన్సారీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని ఝార్ఖండ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తాను చెబుతున్న మొదటి దయ్యం అతనే

మొదటిపేజీ తరువాయి
నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు. సంతోష్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'కేసీఆర్ దగ్గర ఉన్న మొదటి దెయ్యం సంతోష్ రావు' అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి ప్రధాన గూఢాచారి కూడా సంతోష్ రావేనని ఆరోపించారు. ఫాంహౌస్‌లో కేసీఆర్ ఫుల్ ఇడ్లీ తిన్నారా? సగం ఇడ్లీ తిన్నారా? అనే సమాచారాన్ని రేవంత్‌కు సంతోష్ చేరవేస్తాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు కవిత. బీఆర్‌ఎస్‌లో ఎందరో నేతలతో కన్నీళ్లు పెట్టించిన దుర్మార్గుడు సంతోష్ అని మండిపడ్డారు. ప్రగతి భవన్ గేటు బయట గద్దర్‌ను నిలబెట్టింది, ఈటల బీఆర్‌ఎస్ సస్పెండ్‌కు కారణం సంతోష్ రావే అని కవిత ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్‌ను ఉద్యమకారులకు, పేద ప్రజలకు దూరం చేశారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తికి అనుకూలంగా కేటీఆర్, హరీశ్ రావులు ట్వీట్లు పెట్టడాన్ని బీఆర్‌ఎస్ క్యాడర్ గమనించుకోవాలని కవిత సూచించారు. బీఆర్‌ఎస్‌లో అన్ని దుర్మార్గాలకు కారణం సంతోష్ రావేనని ఆరోపించారు. ఎం రేవంత్‌రెడ్డికి సంతోష్‌రావు గూఢచారి. నేను ముందునుంచి చెబుతున్న దెయ్యం ఆయనే. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ సంతోష్‌కు ఎలాంటి శిక్ష విధిస్తుందనేది వేచి చూడాలి. ఆయనకు శిక్ష పడుతుందన్న నమ్మకం నాకు లేదని కవిత వ్యాఖ్యానించారు. గుంపు మేస్త్రీ రేవంత్ తన గూఢాచారిని ఫోన్ ట్యాపింగ్ కేసులో కాపాడుకుంటాడని.. సిట్ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్సైజ్ పోలీసులంటే గంజాయి సరఫరాదారులు, స్మగ్లర్లకు భయం లేదని కవిత అన్నారు. ఎక్సైజ్ పోలీసులు, అటవీశాఖ సిబ్బంది వద్ద ఆయుధాలు ఉంటేనే భయం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో గృహ హింస పెరిగిపోతోందన్నారు.

## సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలి.. గవర్నర్‌కు బీఆర్ ఎస్ ఫిర్యాదు

మొదటిపేజీ తరువాయి
సింగరేణిలో బొగ్గు స్కామ్ పై సమగ్ర దర్యాప్తు జరిపించేలా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్రసమితి (BRS) ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్ట నేతలు లోక్ భవన్ లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి ఫిర్యాదు చేశారు.

అనంతరం బీఆర్ ఆర్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (KTR) మీడియాతో మాట్లాడారు. "సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్ కు వినతిపత్రం ఇచ్చాం. ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్ లో వణుకు మొదలైంది. కుంభకోణాన్ని బట్టబయలు చేశాక పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరిట ఒక్కొక్కరిని పిలుస్తున్నారు. సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావిస్తున్నారు. ఫుట్ బాల్ ఆటకు రూ.10కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారు. స్కామ్ ల విషయంలో పాలకుల నుంచి స్పష్టమైన జవాబు లేదు. ఓబీ టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనతో పారదర్శకతకు పాతరేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణి టెండర్లలో నిబంధనలు పెట్టారు. నిబంధన పెట్టిన 9 నెలల్లో ఎందరు కాంట్రాక్టర్లు సందర్శించారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. రింగ్ మాస్టర్ సృజన్ రెడ్డి.. సీఎం బావమరిదేనా కాదా స్పష్టత ఇవ్వాలి. కాంట్రాక్టర్లను రింగ్ చేసి ప్రజాధనం దోపిడీకి యత్నిస్తున్నారు. ప్రభుత్వం రూ.వేల కోట్లు కొల్లగొడుతోందని సింగరేణి కార్మికులు గుర్తించాలి. సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలని గర్నవర్ ను కోరాం" అని కేటీఆర్ తెలిపారు.

## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి
యూరప్ నుంచి దిగుమతి అయిన వస్తువులు భారతదేశంలో చౌకగా లభిస్తాయి. ఈ ఒప్పందాన్ని 'అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి' అని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అభివర్ణించారు. ప్రస్తుతం యూకే నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్‌పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. తాజా ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 20 శాతానికి తగ్గుతాయి. అయితే దీనిని వెంటనే కాకుండా 5–10 సంవత్సరాల కాల వ్యవధిలో అమలు చేస్తారు. దీంతో యూరప్‌నకు చెందిన ప్రీమియం జిన్‌లు, వైన్, వోడ్కాలు చౌకగా లభిస్తాయి. అలాగే భారతీయ మద్యానికి కూడా ఈయూ సభ్య దేశాలలో పన్ను మినహాయింపులు లభిస్తాయి. మెర్సిడెస్, బీఎమ్‌డబ్ల్యూ, ఆడి వంటి యూరోపియన్ కార్లకు ప్రస్తుతం 100 శాతం పన్నులు విధిస్తున్నారు. ఒప్పందం తర్వాత ఆ పన్నులు నిర్ణయించిన కాల వ్యవధిలో పది శాతానికి తగ్గుతాయి. అయితే రూ. 25 లక్షల కంటే తక్కువ ధరకు అమ్ముడుపోయే అవకాశం ఉన్న కార్లను మాత్రం భారత్‌కు ఈయూ ఎగుమతి చేయదు. భారత ఆటోమొబైల్ పరిశ్రమను రక్షించడానికి ఈ నిబంధన పెట్టారు. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కేన్సర్, ఇతర తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో ఉపయోగించే మందుల ధరలు కూడా తగ్గుతాయి. అలాగే యూరప్ నుంచి భారత్ దిగుమతి చేసుకునే వైద్య పరికరాల ధరలు కూడా తగ్గుతాయి. యూరప్ నుంచి దిగుమతి చేసుకునే విమానాల విడి భాగాలు, మొబైల్ ఫోన్లు, హైటెక్ ఎలక్ట్రానిక్ వస్తువులపై సుంకాలు తగ్గుతాయి. ఇది భారతదేశంలో గా÷–జడెట్ల తయారీ ఖర్చులను తగ్గిస్తుంది. తుది వినియోగదారునికి ప్రయోజనం చేకూరుస్తుంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు చౌకగా లభించవచ్చు. ఇనుము, ఉక్కు, రసాయన ఉత్పత్తులపై సున్నా సుంకాల ప్రతిపాదన ఉంది. దీని వలన నిర్మాణ, పారిశ్రామిక రంగాలలో ముడి పదార్థాల ధరలు తగ్గుతాయి. అలాగే చాక్లెట్లు, సౌందర్య సాధనాలు, పలు గృహోపకరణాలు కూడా గతంలో కంటే చౌకగా లభిస్తాయి. ఇక, భారత్‌లో తయారయ్యే వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్ర పరికరాలపై ఈయూ పన్నుల నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ మేరకు భారతీయ వస్త్ర, ఫుట్‌వేర్, ఆటో మొబైల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల సంస్థలు భారీగా లాభపడనున్నాయి.

## రైతులకు అరకొర సాయం

మొదటిపేజీ తరువాయి
గ్యారెంటీలంటూ ఉన్న హామీలను కూడా పక్కన పెట్టారని అన్నారు. సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ వర్తింపజేస్తామని అధికారంలోకి వచ్చాక మాట మార్చారని మండిపడ్డారు. ఆ తర్వాత సన్న వడ్లకు మాత్రమే ఇస్తామంటూ బుకాయించారు. సన్న వడ్లకు సైతం క్వింటాకు రూ.500 బోనస్ సరిగా అమలు కావడం లేదన్నారు. గత యాసంగిలో ధాన్యం అమ్ముకున్న రైతులకు బోనస్ జమ కాలేదు. యాసంగి, వానాకాలం సీజన్‌లు ముగిసి యాసంగి వచ్చినప్పటికీ బోనస్ బకాయిలు చెల్లింపుపై ప్రభుత్వం అశ్రద్ధ చూపుతోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు దిక్కూ మొక్కూ లేకుండా పోయిందన్నారు. కేసీఆర్ పరిపాలనలో ఠంచనుగా అమలైన రైతు అనుకూల పథకాలన్నీ అతీగతీ లేకుండా పోతున్నాయన్నారు.

అరకొరగా బోనస్

వర్తింపజేసి చేతులు దులుపుకున్న ఘటనలు కళ్ల ముందే సాక్షాత్కారమై నిలుస్తుండగా కాంగ్రెస్ పాలకుల్లో మాత్రం బాధ్యత కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతు డిక్లరేషన్‌లో పంటలకు బోనస్ కింద రూ.500 అందిస్తామని పేర్కొని సన్న వడ్లకు మాత్రమే పరిమితం చేసింది. ఇచ్చిన అబద్ధపు హామీని సైతం కాంగ్రెస్ పార్టీ సరైన రీతిలో అమలు చేయడం లేదని వేముల అన్నారు.

గడిచిన నాలుగు సీజన్‌లలో బోనస్ చెల్లించిన పరిస్థితులు అరకొరగానే ఉన్నాయి. రైతులంతా ఆశగా బోనస్ కోసం ఎదురు చూస్తున్నారు. క్వింటా సన్న వడ్లకు రూ.500 చొప్పున బోనస్ వస్తే తమకు లాభం జరుగుతుందని సంబర పడుతుంటే ప్రభుత్వం రైతుల ఆశలపై నీళ్లు చల్లుతోంది. అసంబద్ధమైన హామీలిచ్చి రైతులను ఆకర్షించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడేమో పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట మార్చడంపై రైతులంతా ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. వరి సాగు చేసే రైతులతో పాటుగా పసుపు, పత్తి, మొక్కజొన్న, అపరాల సాగు చేసే అన్నదాతలంతా బోనస్ ఇవ్వాలన్నారు. సాగులో ఇబ్బందులు, ఇతర పంటల్లో వెలుగు చూసే శ్రమను దృష్టిలో పెట్టుకుని అన్ని పంటలకు క్వింటాకు రూ.500 చొప్పున సాయం అందిస్తే రైతుకు ఉపకారం జరుగుతుందన్నారు. నిజామాబాద్ జిల్లాలో పసుపు సాగు సుమారుగా 25వేల ఎకరాల నుంచి 30వేల ఎకరాల్లో కొనసాగుతుంది. ఏటా జనవరిలో పసుపు పంట చేతికి వస్తుంది. ఈ సమయంలో పసుపు పంటకు కనీస మద్ధతు ధర దక్కకపోవడంతో రైతన్నలకు నష్టాలు తప్పడం లేదు. పసుపు సాగు చేసే వారికి బోనస్ అందిస్తే రైతులకు ప్రోత్సాహకంగా ఉండటంతో పాటుగా పసుపు సాగు మరింత పెరిగే వీలుందని అన్నదాతలు చెబుతున్నారు.

## వాహనాల ట్రాఫిక్ అతిపెద్ద సమస్య

మొదటిపేజీ తరువాయి
భక్తులు మేడారం జాతరకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టినట్లు జాతర ట్రాఫిక్ ఇన్‌ఛార్జి, వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. వాహనాలను నిరంతరంగా పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. రోడ్డు పక్కల ఎక్కడా వాహనాల పార్కింగ్‌కు వీలులేదన్నారు. వివిధ రూట్లను సిద్ధం చేశామని, ఆయా రూట్లలోనే వాహనాలు వెళ్లేలా నిబంధనలు విధించామని అన్నారు. చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తుంటామని అన్నారు. 4,500 మంది పోలీసులను నియమించినట్లు పేర్కొన్నారు. మొత్తం 18 సెక్టార్లుగా విభజించామని, సెక్టార్‌కు డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ నెల 28 నుంచి మేడారం మహా జాతర ప్రారంభమవుతున్న సందర్భంగా జాతర ట్రాఫిక్ ఏర్పాట్లను వివరించారు. జాతరకు వెళ్లేందుకు ఒక దారి, తిరిగి వచ్చేందుకు మరో దారిని ఏర్పాటు చేశామని అన్నారు. తిరిగి వచ్చేప్పుడు నార్లపూర్, చలివాడు, రేగొండ, పరకాల, గుడెప్పాడ్, కరీంనగర్ వెళ్లే వాహనాలు పరకాల నుంచి పోవాల్సి ఉంటుందన్నారు. వివిధ మార్గాల ద్వారా వచ్చేవారికి మేడారం పరిసర ప్రాంతాల్లోనే పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని, సెక్టార్ల వారీగా పార్కింగ్ ఉంటుందని అన్నారు. ఒకటి నిండిన తర్వాత మరొకటి నింపుతారు. ఇలా పూర్తి స్థాయిలో వాహనాలను నిలిపిన తర్వాత ప్రత్యామ్నాయ మార్గాల్లో కూడా పార్కింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్, ఖమ్మం, మహబూబాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ఓఆర్‌ఆర్ నుంచి దామెర మీదుగా వెళ్లాల్సి ఉంటుందని, నగరంలోకి వస్తే ఇబ్బంది పడాల్సి వస్తుందని సూచించారు. వాహనదారులు జాతీయ రహదారులపై ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను నిలుపవద్దని అన్నారు. పస్రా వరకు ఒకే మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది. వీవీఐపీ, వీఐపీ పాస్‌లు ఉన్నవారికి మాత్రమే తాడ్వాయి నుంచి అనుమతి ఉంటుంది. మేడారంలో సూచించిన స్థలాల్లో మాత్రమే పార్కింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. ట్రాఫిక్ సమస్యలు వస్తే జాతీయ రహదారిపై 35 హోల్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేశాం. ట్రాఫిక్ ఎక్కడైనా నిలిచిపోతే వాహనాలను వెంటనే హోల్డింగ్ పాయింట్‌కు తరలించి క్లియర్ చేస్తాం. అధికారులు కూడా ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తారు.

## మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా

మొదటిపేజీ తరువాయి
ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్‌ఈసీ రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ మేరకు 28 నుంచి నామినేషన్ల పక్రియ ప్రారంభం

అవుఉతంది. 30తో నామినేషన్ల స్వీకరణ గడువు ముగియనున్నది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు

కాగ,ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

## » కోరుట్ల నియోజకవర్గంలో ఆశావహుల హడావిడి

» మారంపల్లి సత్యం, ఇండిపెండెంట్ జర్నలిస్ట్

» తెలంగాణ రాష్ట్రంలో మునిసిపాలిటీలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడింది.

» ఇప్పటికే అన్ని పార్టీల్లో స్థానికంగా ఆశావహుల్లో హడావిడి మొదలైంది.

» కోరుట్ల నియోజకవర్గం మూడు ప్రధాన పార్టీల కు ఒక పరీక్షగా ఈ ఎన్నికలు ఉండబోతున్నాయి.

» కోరుట్ల నియోజకవర్గంలో మెట్టుపల్లి మరియు కోరుట్ల మునిసిపాలిటీలు ఉన్నాయి.

- కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గారు ఎమ్మెల్యేగా ఉన్నారు.
- పార్లమెంటు మెంబర్ గా ఉన్న శ్రీ ధర్మపురి అరవింద్ గారి నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఈ రెండు నియోజకవర్గాలు బిజెపి పార్టీ కి ఇప్పుడు పరీక్షగా నిలువనున్నాయి.
- తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న శ్రీ జువ్వాడి నరసింహారావు గారికి ఇది నిజమైన పరీక్షా సమయము.

కోరుట్ల నియోజకవర్గం మొదటి నుండి ప్రాంత రూపుమారుతూ ఉన్నది. మొదట మెట్టుపల్లి నియోజకవర్గంలో ఉన్న కోరుట్ల ఒక ప్రధాన పట్టణం. ఈ పట్టణాన్ని నియోజకవర్గ విభజనలో భాగంగా బుగ్గారం లో కలిపేశారు.




మళ్లీ కోరుట్ల కేంద్రంగా ఏర్పడ్డ నియోజకవర్గంలో మెట్ పల్లి ప్రాంతాన్ని కలిపేశారు.
ఈ రెండు మునిసిపల్ కేంద్రాల్లో కౌన్సిలర్లుగా చైర్మన్లుగా పని చేసిన వ్యక్తులు అసలు ఏ పార్టీయో ఎవరికీ తెలవని అయోమయం ప్రజల్లో ఉంది.
రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు గెలిచిన కౌన్సిలర్లు, నూతనంగా అధికారంకి వచ్చిన పార్టీలోకి మారుతూ నిబద్ధతలేని వారుగా మిగిలిపోయారు.

స్థానిక ఎన్నికల్లో తమ మనుగడ కొరకు కౌన్సిలర్లు చైర్మన్లు అధికార పార్టీ పంచన చేరుతూ సిద్ధాంతాలన్నీ కూడా పదవుల కొరకే అనే ముద్ర వేసేశారు.
మెట్టుపల్లి లో గతంలో బిఆర్ఎస్ ద్వారా గెలిచిన కౌన్సిలర్లు చైర్మన్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో దర్శనమిస్తున్నారు.
కోరుట్లలో కూడా ఇదే పరిస్థితి. బిఆర్ఎస్ పార్టీ ద్వారా గెలిచిన కౌన్సిలర్లు చైర్మన్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రంగస్థలంపై కనిపిస్తున్నారు...
ఇక మూడవ ప్రధాన పార్టీ బిజెపి నుండి ఈ రెండు మునిసిపాలిటీలలో కొందరు కౌన్సిలర్లుగా గెలిచినప్పటికీ చైర్మన్ స్థానాల్లోకి రాలేకపోయారు.
రెండుసార్లు ఎంపీగా గెలిచిన శ్రీ అరవింద్ గారు ఈసారి ఈ రెండు మున్సిపాలిటీలో పాగా వేయడానికి పావులు కదుపుతున్నారు.

### ▪ పార్టీ ఏదైనా పైసలే ముఖ్యం

ఈ రెండు మునిసిపాలిటీల్లో మళ్లీ ఎన్నికల్లో పోటీలో నిలువబోయే అభ్యర్థులు పార్టీ కంటే ముఖ్యంగా డబ్బు ప్రధానంగా బరిలోకి దిగుతున్నారు.
ప్రజలు కూడా ఎన్నికల లాభాలు పిండుకోవడానికి ఎదురుచూస్తున్నారు. కౌన్సిలర్ గా గెలవడానికి అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేయడానికి అభ్యర్థులు సిద్ధమైపోయారు.
తమ పార్టీ తరఫున గెలవబోయే కౌన్సిలర్లను కూడగట్టుకోవడానికి చైర్మన్ పదవి అందుకోవడానికి ఊహించని డబ్బు వెదజల్లడానికి చైర్మన్ ఆశావహులు సిద్ధమైపోయారు.
మునిసిపల్ చైర్మన్ పదవి అందుకోవడానికి కోట్ల రూపాయలు కుమ్మరించడానికి సిద్ధమైపోయిన




నాయకులు రెండు మునిసిపాలిటీల్లో నడుం బిగించారు.
బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలతో సమానంగా బిజెపిలో కూడా ఇదే పరిస్థితి నెలకొన్నది.
ఆయా పార్టీల కార్యకర్తలను పనిచేయించడానికి, ఓటర్ల దయ పొందడానికి సిద్ధాంతాలు పనిచేయవని ప్రతి పార్టీ అభ్యర్థికి తెలుసు.

### » అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ఎన్నికల్లో డబ్బుదే ప్రధాన పాత్ర

రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలు, రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న పార్టీ తమ కార్యకర్తలు సహజంగా అభివృద్ధిలో గెలుపుకు పని చేస్తారు.
కార్యకర్తల పరిధి దాటిన ఓటర్లు మాత్రం డబ్బు లేకుండా ఓట్లు వేసే పరిస్థితి లేదన్నది బహిరంగ రహస్యం.
ఈ ఓటర్లను కదిలించడానికి కార్యకర్తలకు కూడా ఇంధనం అవసరం.
తమ ఇంట్లో తిని పార్టీ గెలుపు కొరకు పని చేసే కాలం గడిచిపోయింది. కార్యకర్తలు కూడా అభ్యర్థులు నాయకులు డబ్బు ఇస్తేనే పనిచేసే పరిస్థితి నెలకొన్నది.
నామినేషన్ల గడువు ముగిసి అభ్యర్థుల లిస్టు ప్రకటించిన తరువాత ఇక ఈ రెండు మునిసిపాలిటీలలో ఎన్నికల జాతర ఊపు కనిపించబోతున్నది.
సిద్ధాంతాలు ఆశయాలు తమ స్థానాల్లో పదిలంగా ఉంటాయి. సిద్ధాంతాలను ఆశయాలను నడిపించబోయేది నడిపిస్తున్నది డబ్బు మాత్రమే.

### » పార్టీకి కాదు డబ్బుకు జై

కోరుట్ల మెట్టుపల్లి పట్టణాల్లో గెలవబోయేది పార్టీలు కాదు అభ్యర్థులు కాదు. కేవలం డబ్బు గెలవబోతున్నది.

ఎన్నికల రాజకీయాలను ధనరాజకీయాలుగా మార్చిన అందరికీ ధన్యవాదాలు.
కలకాలం, ఎన్నికల కాలం ఇలాగే రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా

## » ఎల్లంపేటలో జోరందుకున్న రాజకీయ వ్యూహాలు

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

తెలంగాణలో మునిసిపాలిటీలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల అయింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని నూతనంగా ఏర్పడ్డ ఎల్లంపేట మునిసిపాలిటీకి కూడా ఎన్నికలు తొలిసారిగా జరగబోతున్నాయి.
తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటినుండి మేడ్చల్ ప్రాంతం టిఆర్ఎస్ ఆధిపత్యల్లో కొనసాగుతూ వస్తున్నది.
భారత రాష్ట్ర సమితిగా మారిన టిఆర్ఎస్ కు సెట్టింగ్ ఎమ్మెల్యేగా శ్రీ చామకూరి మల్లారెడ్డి కొనసాగుతున్నారు.

మేడ్చల్ ప్రాంతం లో గత పది సంవత్సరాలుగా గ్రామాల్లో అధికంగా బిఆర్ఎస్ సర్పంచులు కొనసాగారు.
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ బలంగా ఉన్న బిఆర్ఎస్ ఏ విధంగానైనా తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలని ఎల్లంపేట మున్సిపాలిటీలో ప్రతి వార్డుకి కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించింది.

కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ తన కౌన్సిలర్ అభ్యర్థుల యొక్క ప్రకటన చేయలేదు. అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ శ్రేణులు తల మునకలై ఉన్నాయి.

### » మొదలైన బిఆర్ఎస్ ప్రచారం

సెట్టింగ్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి గారు తన అనుచరులతో కార్యకర్తలతో మునిసిపాలిటీలోని అన్ని గ్రామాలలో ప్రచారం ప్రారంభించారు.
ఈ ప్రచారంలో భాగంగా 22వ వార్డులో



గల కోనాయి పెల్లి లో పర్యటించారు.
ఈ పర్యటనలో 22వ వార్డు అభ్యర్థినిగా శ్రీమతి నిషితారెడ్డిని ప్రజలకు పరిచయం చేశారు.
మల్లారెడ్డి గారి పర్యటనలో కోనాయిపల్లి గ్రామంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,పలువురు గ్రామ ప్రముఖులు ప్రముఖులు

**» గుంటి చిన్న కుమార్, గుంటి భాస్కర్,అన్నారం శ్యామ్ కుమార్,గుంటి నర్సింగరావు,సంచులింగం,జక్కుల ప్రవీణ్,జక్కుల వంశీ,బోయిని సత్యనారాయణ,అన్నారం నరసింహ,జక్కుల శోభ,బోయిని కుమార్,జక్కుల యాదగిరి,జక్కుల బిక్షపతి,జక్కుల కృష్ణ,ఉప్పరి సత్తయ్య,జక్కుల చిన్న బిక్షపతి,గుంటి మహేందర్ మొదలగు వారు ఎమ్మెల్యే మల్లారెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.**

ఎమ్మెల్యే మల్లారెడ్డి గారు వీరందరిని సాదరంగా టిఆర్ఎస్ పార్టీలోనికి ఆహ్వానించారు.
తెలంగాణ సాధించిన టిఆర్ఎస్ ఏ

| కార్యక్రమం | కీలక తేదీ |
|---|---|
| ఎన్నికల నోటిఫికేషన్ విడుదల | జనవరి 27, 2026 |
| నామినేషన్ల స్వీకరణ ప్రారంభం | జనవరి 28, 2026 నుండి |
| నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ | జనవరి 30, 2026 |
| నామినేషన్ల పరిశీలన (Scrutiny) | జనవరి 31, 2026 |
| నామినేషన్ల ఉపసంహరణకు గడువు | ఫిబ్రవరి 3, 2026 |
| పోలింగ్ తేదీ (Polling Day) | ఫిబ్రవరి 11 , 2026 |
| ఓట్ల లెక్కింపు మరియు ఫలితాలు | ఫిబ్రవరి 13, 2026 |

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిందని మల్లారెడ్డి గారు అన్నారు.
తెలంగాణ జాతిపిత శ్రీ కేసీఆర్ వినూత్న పథకాలతో ప్రజలకు రైతులకు ఎనలేని సహాయం చేశారని, మళ్లీ తెలంగాణలో టిఆర్ఎస్ కు అధికారం అప్పగించడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.
మేడ్చల్ నియోజకవర్గంతో పాటు ఎల్లంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి తాను నిధులతోపాటు అన్ని రకాల సహకారం అందిస్తానని అన్నారు.

కోనాయి పెల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ గుంటి శేఖర్ ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన అందరికి శుభాకాంక్షలు అందించారు.
కోనాయిపల్లి మొదటి చివరి సర్పంచుగా బాధ్యతలు నిర్వహించే అదృష్టాన్ని అందించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.
తన పదవీకాలంలో సహకరించినట్టుగానే ఇకపైన 22వ వార్డు కౌన్సిలర్ కోనాయిపల్లి ప్రజలు సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.
22వ వార్డులో చేరిన మైసిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ మల్లి గారి కరుణాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులకు స్వాగతం పలికారు.
గతంలో నూతనకల్ గ్రామ పరిధిలో ఉన్న మైసిరెడ్డిపల్లి గ్రామము బిఆర్ఎస్ ప్రభుత్వ కాలములో స్వతంత్ర గ్రామంగా ఏర్పడిందని, తాను మొదటి చివరి సర్పంచుగా ప్రజల సహకారంతో బాధ్యతలు నిర్వహించానని అన్నారు. తన పదవీ కాలంలో సహరించిన గ్రామ ప్రజలు ఇప్పుడు కూడా అదే విధంగా సహకరిస్తారని అన్నారు. మైసిరెడ్డిపల్లి ప్రజలు ఎమ్మెల్యే శ్రీ చామకూరి మల్లారెడ్డి గారి అడుగుజాడల్లో నడిచి 22వ వార్డు అభివృద్ధికి తగిన కృషి చేస్తామని, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని శ్రీమతి నిషితా రెడ్డి గారిని మంచి మెజారిటీతో కౌన్సిలర్ గా గెలిపిస్తామని అన్నారు.

ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ కాంగ్రెస్ నాయకులు 22వ వార్డులో బి ఆర్ ఎస్ కౌన్సిలర్ గెలుపుకు కృషి చేస్తామని, బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీమతి నిషితా రెడ్డిని గెలిపించి తమ కానుకగా ఎమ్మెల్యే గారికి అప్పగిస్తామని అన్నారు.
ఎన్నికల షెడ్యూలు కు చెందిన వివరాలను బిఆర్ఎస్ నాయకులు కోనాయిపల్లి గ్రామ ప్రజలకు అందించారు.

# ఏసీపీ, అడ్మిన్ ఎస్సైల మధ్య వాగ్వాదం

## – స్పెషల్ బ్రాంచ్ విచారణ

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

**» పోలీస్ స్టేషన్ పేరు బయట పెట్టడానికి ఇష్టపడని అధికారులు**

**» పోలీసుల వ్యవహారాల పట్ల ప్రజల్లో నిరాశ**




ఏసీపీ, అడ్మిన్ ఎస్సైల మధ్య వాగ్వాదం: స్పెషల్ బ్రాంచ్ విచారణ మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని ఒక కీలక డివిజన్ లో ఏసీపీ, అడ్మిన్ ఎస్సైల మధ్య జరిగిన వాగ్వాదం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశమైంది. సెలవులో ఉన్న ఠాణా ఇన్ స్పెక్టర్ కు చెందిన కేసుల ఫైళ్లను తీసుకురావాలని ఏసీపీ ఆదేశించగా, ఎస్సై నిరాకరించాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై స్పెషల్ బ్రాంచ్ అధికారులు విచారణ చేపట్టి, నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించారు. ఏసీపీ కీలక కేసుల ఫైళ్లను అడిగినట్లు సమాచారం.”

# ఇబ్రాహీంపట్నం ఎస్ఐ కి సన్మానం

## - సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో




**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో, ఇటీవల విధుల్లో చేరిన నూతన ఎస్ఐ నవీన్ కుమార్ ను మంగళవారం ఘనంగా సన్మానించారు. సర్పంచులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలు కప్పి, పులమొక్కలను అందజేసి, మండలంలోకి రావటం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాశిరెడ్డి బస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు తరి రామనుజం, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

# డబ్బా గ్రామంలో సీఎస్ఐ చర్చ్ వార్షికోత్సవం

## - ఘనంగా కార్యక్రమం

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో మంగళవారం సీఎస్ఐ చర్చి 15వ వార్షికోత్సవ ఆరాధన కార్యక్రమం జరిగింది. ఇబ్రహీంపట్నం పాస్ట్రేట్ చైర్మన్ రెవరెండ్ కె బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రసంగీకులు రెవరెండ్, చందుర్తి పాస్టర్ ఎ ప్రశాంత్ క్రైస్తవ సోదరులకు దేవుని మందిరం ప్రాముఖ్యత, సంఘ బాధ్యతలు, ఐక్యత గురించి వివరించారు. ప్రేమ, కరుణ, ఆప్యాయత, మానవత్వం పాటించాలని సూచించారు.

# వేప నూనె పై రైతులకు సబ్సిడీ




**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
జాతీయ ఆహార భద్రత మిషన్ పథకంలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో రైతులకి మొక్కజొన్న పంట క్షేత్రంలో 50 శాతం రాయితీపైన వేప నూనె, 100 శాతం రాయితీపైన ఇమేమేక్టిన్ బెంజ్యాట్ పురుగు మందులు పంపిణీ చేశారు. అధిక దిగుబడుల కోసం యాజమాన్య పద్ధతులు పాటించాలని, అవసరమైతే పురుగు మందులు వాడాలని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ సూచించారు. పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు జెరాక్స్ తో ఇబ్రహీంపట్నం రైతు వేదికలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం గోపి, ఎఇఓ వినోద్, సాగర్, రైతులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వేతనం విద్యార్థుల భవిష్యత్తుకే

### - తిమ్మాపూర్ సర్పంచ్ బాస శ్రావణ్



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ సర్పంచ్ బాస శ్రావణ్, తన నెలసరి వేతనాన్ని విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపయోగిస్తానని తెలిపారు. మంగళవారం ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటీర్లకు రూ.10 వేలు అందజేశారు. కొత్తగా ఎన్నికైన తర్వాత, విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఇద్దరు విద్యా వాలంటీర్లను నియమించి, ప్రభుత్వ గౌరవ వేతనం రూ.3,500తో పాటు సొంత డబ్బులు రూ.6,500 కలిపి మొత్తం రూ.10 వేలు వారికి అందించారు.

## నాగరాజు కుటుంబానికి ఆర్థిక దన్ను



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

మల్లాపూర్ మండలం గొర్రెపెల్లి గ్రామానికి చెందిన మదం నాగరాజు కరెంట్ షాక్ తో మరణించగా, అతని కుటుంబానికి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు రూ. 4.5 లక్షల చెక్కు, రూ. 50 వేల నగదుతో సహా మొత్తం రూ. 5 లక్షల పరిహారాన్ని మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో గొర్రెపెల్లి గ్రామ సర్పంచ్ వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ రాజు, శ్రావణ్, కోటగిరి ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు.

## మల్లాపూర్ రేషన్ డీలర్ల నూతన కమిటీ

### - ఏకగ్రీవంగా జరిగిన ఎంపిక



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**

మంగళవారం జగిత్యాల జిల్లా, కోరుట్ల ప్రాంతంలో మల్లాపూర్ మండల రేషన్ డీలర్ల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవ అధ్యక్షులుగా ముద్దం ప్రకాష్, అధ్యక్షులుగా దప్పుల నర్సయ్య, ఉపాధ్యక్షులుగా ఇస్లావత్ విజయ, కోశాధికారిగా కల్లేడ లలిత, ప్రధాన కార్యదర్శిగా గుండు మహిపాల్, కార్యదర్శిగా వెంకట్ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు దప్పుల నర్సయ్య మాట్లాడుతూ డీలర్ల సమస్యలకు అండగా ఉంటానని, సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జనవరి 27:**

గోదావరిఖని కాకతీయ నగర్ హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదినం సందర్భంగా కాకతీయ నగర్ దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తా నుండి బాబా చందల్ పల్లకితో ప్రధాన చౌరస్తా నుండి రీగల్ సుమార్ట్, లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్, తిరుమల్ నగర్ మీదుగా కాకతీయ నగర్ దర్బార్ వరకు ఊరేగింపుగా కుల మతాలకు అతీతంగా కోలాటాలని డ్యాన్సులతో దర్బార్ వరకు వెళ్లి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జన్మదిన కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. బుధవారం కాకతీయ నగర్ బాబా మందిరంలో కూల్ (పుణ్యవచనం) భజన కార్యక్రమం నిర్వహించి బాబా కేకును కట్ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.

## బహుజన్ సమాజ్ పార్టీ 78 యేండ్ల బహుజనుల గోస కరపత్రం అవిష్కరణ

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జనవరి 27:**

బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటి అధ్వర్యంలో రాష్ట్ర కమిటి అదేశాల మేరకు 78 యేండ్ల బహుజనుల గోస కరపత్రాన్ని అవిష్కరించారు. మున్సిపాలిటి, కార్పోరేషన్ ఏన్నికల షెడ్యులు ప్రకటించన సందర్బంగా బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లాలో రామగుండం కార్పొరేషన్, మంతిని మున్సిపాలిటీ, సుల్తానాబాద్ మున్సిపాలిటీ, పెద్దపల్లి మున్సిపాలిటీ అన్ని స్థానలల్లో పోటికి సిద్దంగా ఉందని, ప్రజలు ఏనుగు గుర్తుపై ఓటు వేసి బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్, ఇంచార్జ్ పేగ నరేష్, జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య, ఉపాధ్యక్షులు నర్ల గొపాల్ యాదవ్, జిల్లా ఈ.సి. బొంకురి రమేష్, జిల్లా మహిళ కన్వినర్ కాంపెల్లి అనిత, పెద్దపల్లి నియెజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, రామగుండం అధ్యక్షులు జనగామ లింగయ్య,

# సాయి ఆశ్రమానికి మహత్తర చేయూత

**- సేవా భావానికి చిరస్థాయిగా నిలిచిన వీరం స్రవంతి కుటుంబం**

**- సమాజంలో నిరాధార బాలబాలికల భవితకు బాటలు వేస్తూ, మానవత్వానికి అద్దం పట్టే సేవా కార్యక్రమం**





**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జనవరి 27**

జమ్మికుంట పట్టణంలో వెలుగులోకి వచ్చింది. వీణవంక మండల కేంద్రానికి చెందిన వీరం స్రవంతి, జేఎన్ టీయూ మంథని ఇంజినీరింగ్ కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దడమే కాకుండా, సమాజ సేవలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు.

ఈ క్రమంలో జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో గల సాయి ఆశ్రమాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించిన వీరం స్రవంతి, ఆశ్రమంలో నివసిస్తున్న బాలబాలికల అవసరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడి చిన్నారుల జీవన పరిస్థితులు, అవసరాలను గమనించిన అనంతరం, వారిలో చిరునవ్వులు నింపాలనే సంకల్పంతో ముందుకు వచ్చారు.

ఆశ్రమంలో రోజువారీ అవసరాలకు ఎంతో ఉపయోగపడేలా పదివేల రూపాయల విలువైన కిరాణా సామగ్రిని సాయి ఆశ్రమానికి అందజేసి తన సేవా మనసును చాటుకున్నారు. ఈ సహాయం వల్ల ఆశ్రమంలోని పిల్లలకు కొంతకాలం ఆహార సమస్య ఉండదని నిర్వాహకులు తెలిపారు.

అంతేకాకుండా, ఆశ్రమంలో విద్యనభ్యసిస్తున్న బాలికల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేక తరగతి గదుల సమీపంలో బాలికల కోసం మూత్రశాల నిర్మాణానికి కూడా పూర్తిస్థాయి సహకారం అందిస్తామని అంగీకారం తెలపడం ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను తీసుకువచ్చింది. ఇది ఆశ్రమంలోని బాలికల ఆరోగ్యం, భద్రత పరంగా కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

ఈ సేవా కార్యక్రమంలో వీరం స్రవంతి తల్లిదండ్రులు వీరం నారాయణ, వీరం విజయలక్ష్మి, కుటుంబ సభ్యులు, పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు, ఆశ్రమ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కుటుంబమంతా కలిసి చేసిన ఈ సేవ స్థానికంగా మంచి స్పందన పొందింది.

ఈ సందర్భంగా సాయి ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ,

"విద్యతో పాటు సేవా భావాన్ని పిల్లలకు నేర్పుతున్న వీరం స్రవంతి కుటుంబం సమాజానికి నిజమైన ఆదర్శం. ఆశ్రమ అభివృద్ధికి వారి సహకారం అమూల్యమైనది. పేరెంట్స్ కమిటీ తరపున వీరం స్రవంతి కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అని తెలిపారు.

ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, సమాజంలోని అనాథ బాలబాలికలకు మెరుగైన భవిష్యత్తు అందేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆశ్రమ నిర్వాహకులు కోరారు. వీరం స్రవంతి కుటుంబం చేసిన ఈ సేవా కార్యక్రమం, మానవత్వం ఇంకా బతికే ఉందని మరోసారి నిరూపించిందని స్థానికులు ప్రశంసలు కురిపించారు.

## కీర్తిశేషులు వెన్నవరం వెంకట్రెడ్డి జ్ఞాపకార్థం వెల్దుర్తిలో మరణించినవారి సౌకర్త్యాల కోసం వైకుంఠ రథాన్ని గ్రామపంచాయతీకి బహూకరించిన

**- తనయుడు వెన్నవరం యశోద శ్రీనివాస్ రెడ్డి**







**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జనవరి 27**

మెదక్ జిల్లావెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన వెన్నవరం యశోద శ్రీనివాస్ రెడ్డి తన తండ్రి కీర్తిశేషులు వెన్నవరం వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థముగా వెన్నన్నవరంవెంకట్రెడ్డి జ్ఞాపకార్థం వారి తనయుడు వెన్నవరం యశోదశ్రీనివాస్ రెడ్డి దంపతులు వెల్దుర్తి గ్రామపంచాయతీకి వైకుంఠ రథం బహుకరించడం జరిగిందని వారు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా మెదక్ జిల్లాలోనే నర్సాపూర్ నియోజకవర్గంలోని అతి పెద్ద మండలమైన వెల్దుర్తి మండల కేంద్రంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియల కోసం దహనసంస్కారాలకు తీసుకువెళ్లే సందర్భాలలో వారికి జరుగుతున్న ఇబ్బందులు గ్రహించి ప్రజల సౌకర్యార్థం తన తండ్రి జ్ఞాపకార్థంగా వైకుంఠ రథం ఇవ్వడం జరుగుతుందని వారు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం బ్రతికున్నప్పుడు ఆస్తులు కాదు ఆత్మీయులను కూడా సంపాదించుకోవాలని శరీరం మనస్సు ఆత్మ ఈ మూడింటితో నిర్మితమైన వారే మనిషి అని బలమే జీవనం బలహీనతే అని మనం పుట్టినప్పుడు ఏమి తెచ్చుకునేది లేదని వెళ్లేటప్పుడు ఏమి తీసుకొని ది ఏమి లేదనిమనం మనుషులం పుట్టినం పుట్టిన మానవ జన్మకు తగిన విధంగా ఉండి అందరితో కలిసి మెలిసి ఆప్యాయతకంగా కలుపుగోలుగా ఉండి మమత మహాకారాలతో ఎవరికి వారు చేసే సహాయం మే పుణ్యం అని నేటి సమాజంలో బ్రతకడమే ఎంతో కష్ట భారంగా బ్రతుకుతున్న మానవ సహజీవులు మరణాలు చెందినప్పుడు వారిని కాటికి తీసుకువెళ్లాలంటే కూడా తీసుకువెళ్లలేని పరిస్థితులు ఉన్నటువంటి సందర్భాలలో సందర్భాలు ఎన్నో ఉన్నాయని తానుఅర్థం చేసుకుని గతంలో ప్రేమ ఆప్యాయతలు ఉన్న మానవులు పరాయి మనిషి చనిపోయాడు అంటే కాటికి చేరేంతవరకు శవ యాత్రలో పాల్గొన్నటువంటి వారు ఎటువంటి బంధుత్వం లేకున్నా బంధుమిత్రులతో కలిసి చనిపోయిన వారి శవాన్ని పూడ్చేంతవరకు శవయాత్రలో పాల్గొని అన్ని కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాతనే వెళ్లే వారిని వారు తెలియజేశారుజరగనున్న కాలానుసరం బట్టి మరణించిన వ్యక్తి శవాన్ని పూడ్చి పెట్టకముందే ఎవరి దారి వారే వెళు తున్నారు కనీసం ఇంటి నుండి శవాన్ని శవయాత్ర ద్వారా తీసుకువెళ్లే విధంగా ఉండకపోవడంతో తాను గ్రహించి వైకుంఠ రతాన్ని వెల్దుర్తి గ్రామపంచాయతీకి బహుకరించడం జరిగిందని ఇకనైనా చనిపోయిన వ్యక్తి వైకుంఠ రథం పైతీసుకువెళ్లి శవయాత్రల లోపాల్గొని చనిపోయిన వ్యక్తిని దహన కార్యక్రమాన్ని పూర్తి చేసేంతవరకు అయినా ఉండాలని తన మనోభావాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలోవెల్దుర్తి మండల కేంద్ర గ్రామ ప్రజలు వైకుంఠ రత దాత వెన్నవరం యశోద శ్రీనివాస్ రెడ్డి వెల్దుర్తి గ్రామపంచాయతీకి వైకుంఠ రథాన్ని బహుకరించిన సందర్భంగా వెల్దుర్తి గ్రామ ప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారు వెల్దుర్తి సర్పంచ్ దండేం ఆదర్శ్ ఉప సర్పంచ్ కమ్మరి శ్రావణ్ కుమార్ ఈవో బలరాం రెడ్డి కోదండ కృష్ణ గౌడ్ జగ్గా అశోక్ గౌడ్ శాకారం శ్రీనివాస్ గౌడ్ శేఖర్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ గ్రామపంచాయతీ పాలకవర్గం సిబ్బంది గ్రామ యువకులు పాల్గొన్నారు..

## మృతుడి కుటుంబానికి 20,000/- ఆర్థిక సహకారం అందజేసిన అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి

**కరపత్రం ప్రతినిధి వీణవంక జనవరి 27**

కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్రె సాయిలు తండ్రి రామయ్య గత 15 రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయిన ఈ విషాద ఘటన గ్రామ ప్రజలను కలచివేసింది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మృతుడి కుటుంబ పరిస్థితిని గమనించిన వివిధ గ్రామాలకు చెందిన దాతలు మానవత్వంతో స్పందించారు.

ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. దాతల సహకారంతో మొత్తం 20,000/- (ఇరువై వేల రూపాయలు) సమీకరించగా, ఈ మొత్తాన్ని మృతుడి కుటుంబానికి అందజేయడం జరిగింది.

తేది 27-01-2026 (మంగళవారం) నాడు అమ్మ



ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు తమ బృంద సభ్యులతో కలిసి మృతుడి కుమారుడు కర్రె ప్రేమ్ సాయి యాదవ్ కు ఈ ఆర్థిక సహకారాన్ని అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అమ్మ ఫౌండేషన్ లక్ష్యం కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమేనని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,
డాక్టర్ మల్లారెడ్డి (దేశాయిపల్లి),
కాంగ్రెస్ నాయకులు దూలం సమ్మయ్య గౌడ్,
రాయణవేణి చంద్రయ్య ముదిరాజు,
గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మల సమ్మయ్య ముదిరాజ్,
రాయణవేణి సతీష్ ముదిరాజ్, నిమ్మల శ్రీనివాస్ ముదిరాజ్,
కుటుంబ సభ్యులు ప్రేమ్ సాయి, కర్రె నర్సయ్య (హోంగార్డు)
మరియు గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, స్థానికులు పాల్గొని మృతుడి కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.

గ్రామంలో సేవా భావంతో అమ్మ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను పలువురు ప్రశంసిస్తూ, ఇలాంటి మానవతా కార్యక్రమాలు మరెందరో దాతలకు ప్రేరణగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

## చంపాపేట్ డివిజన్ లో టీఎంఎస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల హక్కులపై డిమాండ్

**కరపత్రం ప్రతినిధి రంగారెడ్డి జిల్లా 27 జనవరి.**

చంపాపేట్ డివిజన్:తెలంగాణ మున్సిపల్ సంఘం (టీఎంఎస్) ఆధ్వర్యంలో చంపాపేట్ డివిజన్ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ రాష్ట్ర అధ్యక్షుడు చిత్రం సురేష్ పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. గత 30 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనూ మున్సిపల్ కార్మికుల హక్కులు సరైన స్థాయిలో పరిరక్షణకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

విధి నిర్వహణలో భాగంగా మున్సిపల్ కార్మికులు మృతి



చెందితే ప్రభుత్వం తూతూ మంత్రంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అలాకాకుండా విధి నిర్వహణలో మరణించిన ప్రతి మున్సిపల్ కార్మికుని కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, అలాగే కారుణ్య పథకం ద్వారా కుటుంబ సభ్యులకు వెంటనే ఉద్యోగ కల్పన చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ కల్పన విషయంలో జరుగుతున్న జాప్యాన్ని వెంటనే నిలిపివేయాలని, ఎలాంటి కాలయాపన చేయరాదని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు బెల్లూరి మాణిక్ ప్రభు రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైకన్ శరత్ బాబు, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి యంజల్ కుమార్, బైగళ్ల లక్ష్మమ్మ, వెంకటేష్, రాజు, కమలమ్మ, దేవమ్మ, నీలమ్మ, సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.